జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
NIZAMABAD EDITION

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

నిజామాబాద్ బుధవారం 2 సెప్టెంబర్ 2026 సంపుటి : 16 సంచిక : 213 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రేషన్ బియ్యం పంపిణీ గడువు సెప్టెంబర్ 5 వరకు

# పొడిగింపు





మూడు నెలల బియ్యం పంపిణీ పూర్తి కాకపోవడంతో నిర్ణయం అర్హులైన రేషన్ కార్డుదారులు గడువులోగా బియ్యం తీసుకోవాలి తహసీల్దార్

కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)

కామారెడ్డి జిల్లాలో రేషన్ కార్డుదారులకు మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీ కొనసాగుతోంది. నిర్ణయించిన గడువు ఆగస్టు 31తో ముగియనున్నప్పటికీ, జిల్లాలో ఇంకా కొంతమంది లబ్ధిదారులు తమకు కేటాయించిన రేషన్ బియ్యాన్ని తీసుకోకపోవడంతో పంపిణీ గడువును సెప్టెంబర్ 5వ తేదీ వరకు పొడిగించినట్లు కామారెడ్డి తహసీల్దార్ హేమబిందు, సివిల్ సప్లై అధికారులు తెలిపారు. మూడు నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను ప్రభుత్వం చేపట్టగా, రేషన్ దుకాణాల ద్వారా అర్హులైన కార్డుదారులకు బియ్యం అందజేస్తున్నారు. అయితే వివిధ కారణాల వల్ల కొంతమంది కార్డుదారులు తమకు కేటాయించిన బియ్యాన్ని ఇంకా తీసుకోలేకపోయారు. దీంతో లబ్ధిదారులకు మరోసారి అవకాశం కల్పిస్తూ సెప్టెంబర్ 5వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు అధికారులు వెల్లడించారు.

**గడువులోగా బియ్యం తీసుకోవాలి**

ఇప్పటివరకు రేషన్ బియ్యం తీసుకోని కార్డుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. సమీపంలోని రేషన్ దుకాణానికి వెళ్లి తమకు కేటాయించిన మూడు నెలల బియ్యాన్ని సెప్టెంబర్ 5వ తేదీలోగా తీసుకోవాలని తెలిపారు. గడువు ముగిసిన తర్వాత పంపిణీ ప్రక్రియకు సంబంధించి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున లబ్ధిదారులు చివరి రోజు వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా బియ్యం తీసుకోవాలని సూచించారు.

**లబ్ధిదారులకు ఊరట**

రేషన్ బియ్యం పంపిణీ గడువు పొడిగించడంతో ఇప్పటివరకు బియ్యం తీసుకోలేకపోయిన లబ్ధిదారులకు ఊరట లభించింది. ఉపాధి, ఇతర పనుల నిమిత్తం బయటకు వెళ్లిన వారు, సమయాభావంతో రేషన్ దుకాణాలకు వెళ్లలేకపోయిన వారు ఈ అదనపు గడువును ఉపయోగించుకోవాలని అధికారులు కోరారు. జిల్లాలో రేషన్ బియ్యం పంపిణీ సజావుగా జరిగేలా సివిల్ సప్లై అధికారులు పర్యవేక్షిస్తున్నారు. రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి అర్హత కలిగిన రేషన్ కార్డుదారుడు తమకు కేటాయించిన బియ్యాన్ని తప్పనిసరిగా గడువులోగా తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## నిజాంసాగర్ ప్రధాన కాలువకు నేడు సాగునీటి విడుదల



నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 1 వానాకాలం పంటల సాగునీటి అవసరాల కోసం నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నేడు ప్రధాన కాలువలోకి నీటిని విడుదల చేయనున్నట్లు నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు.నీటి విడుదల అనంతరం కాలువలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున రైతులు, గొర్రెల కాపరులు, మత్స్యకారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కాలువలోకి దిగడం, ఈత కొట్టడం, దాటేందుకు ప్రయత్నించడం చేయరాదని - మిగతా2లో

## జర్మన్ బృందం ప్రతినిధి సమావేశంలో పాల్గొన్నా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -1(ప్రజా జ్యోతి ) కెల్‌స్టర్‌బాచ్ మేయర్ మాన్‌ఫ్రెడ్ ఓకెల్ నేతృత్వంలోని జర్మన్ ఇండియన్ బిజినెస్ అలయన్స్ (+×దీూ) ప్రతినిధి బృందంతో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబుతో కలిసి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణలో జర్మన్ కంపెనీలకు ఉన్న పెట్టుబడి అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా సెమీకండక్టర్లు, అధునాతన తయారీ, ఎలక్ట్రానిక్స్, ప్రెసిషన్ ఇంజనీరింగ్ వంటి రంగాల్లో - మిగతా2లో

-మొదటిపేజీ

## కాంగ్రెస్ గ్యారెంటీలు

# పచ్చి మోసం



**ఆరు గ్యారెంటీలు'.. కాంగ్రెస్‌కు చెల్లని హామీ పత్రాలు!**

**దేవుడి సాక్షిగా ఒట్టేసి.. ప్రజలను నట్టేట ముంచారు**

**100 రోజుల్లో అమలు చేస్తామన్నారు.. 1000 రోజులు కావస్తున్నా అమలు శూన్యం**

**రైతులు, మహిళలు, యువతకు హామీల పేరుతో తీవ్ర అన్యాయం**

**ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలు వెంటనే చెల్లించాలి**

**'కాంగ్రెస్ బాకీ కార్డు' విడుదల చేసిన వేముల ప్రశాంత్‌రెడ్డి**

**కాంగ్రెస్ మోసాలపై నియోజకవర్గవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ ప్రకటన**

**ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి**

ప్రజాజ్యోతి, భీమ్‌గల్, సెప్టెంబర్ 1:

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికల సమయంలో దేవుళ్ల సాక్షిగా ఒట్టేసి హామీలు ఇచ్చిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని విమర్శించారు. 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి, దాదాపు 1000 రోజులు కావస్తున్నా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని మండిపడ్డారు. లింబగిరి (లింబాద్రి) లక్ష్మీనరసింహస్వామి ఆలయ సన్నిధిలో కాంగ్రెస్ బాకీ కార్డులకు పూజలు నిర్వహించిన అనంతరం, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేయకుండా బాకీ పెట్టిన హామీల వివరాలతో రూపొందించిన లి'కాంగ్రెస్ బాకీ కార్డు'లిను వేముల ప్రశాంత్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి విడుదల చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో అప్పటి పీసీసీ అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ అభ్యర్థులు దేవాలయాల్లో దేవుళ్ల సాక్షిగా హామీలపై ఒట్లు వేసి గ్యారెంటీ కార్డులు పంపిణీ చేశారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి రోజే సంతకం చేసి, 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని ప్రజలను నమ్మించారని తెలిపారు. - మిగతా2లో

## అలీసాగర్‌లో అధికారుల

# మట్టి ప్రయోగం!

**రైతులకు నీటి కష్టాలు.. రెండుసార్లు తెగిన మట్టికట్ట..**

**ఇరిగేషన్ అధికారుల తీరుపై కిసాన్ మోర్చా ఫైర్..**



ఎడపల్లి, సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి):

అలీసాగర్ ప్రాజెక్టు నుంచి రైతులు నీటిని వినియోగించుకోకుండా ఇరిగేషన్ అధికారులు మట్టితో కట్టలు వేయడం, అవి రెండుసార్లు తెగిపోవడంపై భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఎడపల్లి మండల అధ్యక్షులు సూర కిరణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ప్రాజెక్టులో నీటి ప్రవాహం ఉంటుందని తెలిసినా మట్టితో కట్టలు ఎలా వేస్తారని ఆయన ప్రశ్నించారు. రైతులకు అవసరమైన సమయంలో నీటిని వినియోగించుకునేలా సంచులతో తాత్కాలికంగా అడ్డుకట్ట వేస్తే అవసరం - మిగతా2లో

# సాంకేతిక సాగు పద్ధతులతో పసుపులో అధిక దిగుబడి, లాభాలు

## శాస్త్రీయ పద్ధతులతో సాగు చేస్తే రైతులకు మేలు : శాస్త్రవేత్త డా. జి. విద్య

**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** పసుపు పంటలో ఆధునిక సాంకేతిక పద్ధతులను అవలంబించడం ద్వారా రైతులు స్థిరమైన ఉత్పత్తితో పాటు అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం పొందవచ్చని కమ్మర్‌పల్లి పసుపు పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త డా. జి. విద్య తెలిపారు. ఏర్గట్ల మండల కేంద్రంలోని రైతులకు పసుపు పంట సాగులో అధునాతన ఉత్పత్తి సాంకేతికతలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పసుపు పంటకు సంబంధించిన నేల తయారీ, నాణ్యమైన విత్తన దుంపల ఎంపిక, విత్తన శుద్ధి, నాటే పద్ధతులు, ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, కలుపు నివారణ, పంట సంరక్షణ తదితర అంశాలపై రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించారు. పసుపు పంటలో అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రీయ సాగు పద్ధతులను పాటించాలని సూచించారు. పంటకు అవసరమైన పోషకాలను సమతుల్యంగా అందించడం, సేంద్రియ ఎరువుల వినియోగం, పంటను ఆశించే వివిధ తెగుళ్లు, పురుగులను గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా పంట నాణ్యతతో పాటు దిగుబడిని పెంచుకోవచ్చని వివరించారు. అలాగే పసుపు పంట అనంతర యాజమాన్య పద్ధతులు, పసుపు ఉత్పత్తులకు విలువ జోడింపు, వివిధ రకాల విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, వాటి మార్కెటింగ్ అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు. పసుపు ఉత్పత్తులకు మార్కెట్‌లో మెరుగైన ధర




లభించేలా నాణ్యత, నిల్వ, మార్కెటింగ్ అంశాలపై రైతులు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా పసుపు పంట పెరుగుదల, దిగుబడిని మెరుగుపరిచేందుకు ఉపయోగపడే ఐఐఎస్ఆర్ బూస్టర్ ప్యాకెట్లను రైతులకు పంపిణీ చేశారు. వీటిని వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనల మేరకు వినియోగించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నర్సయ్య, ఏర్గట్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బి. నర్సయ్య, ఏర్గట్ల వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ లింగారెడ్డి, తాళ్లరాంపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కె. శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి వైష్ణవ్, ఉద్యానవన అధికారి రుద్ర వినాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సుమారు 80 మంది రైతులు హాజరయ్యారు.

# శంకుస్థాపనకే పరిమితమైన రోడ్డు పనులు

**ఏడాది దాటినా ప్రారంభంకాని బీటీ రోడ్డు.. ఎమ్మెల్యే హామీ నిలబెట్టుకోవాలని తండావాసుల డిమాండ్**



**ఇందల్వాయి. ( ప్రజా జ్యోతి ). 1** ఇందల్వాయి : మండలంలోని జీకే తండా గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డు నిర్మాణ పనులు శంకుస్థాపనకే పరిమితం కావడంపై తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డోన్కల్ పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి జీకే తండా మీదుగా బొద్దాయా నాయక్ తండా వరకు బీటీ రోడ్డు నిర్మిస్తామని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి గత ఏడాది ఏప్రిల్ 24న శంకుస్థాపన చేసినప్పటికీ, ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదని గ్రామస్తులు పేర్కొన్నారు. శంకుస్థాపన చేసి ఏడాది దాటినా రోడ్డు నిర్మాణానికి సంబంధించిన పనులు ముందుకు సాగకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శంకుస్థాపన చేసిన శిలాఫలకం మాత్రమే మిగిలిపోకుండా, ఇచ్చిన హామీని అమలు చేసి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని తండావాసులు ఎమ్మెల్యేను కోరుతున్నారు. ఈ సందర్భంగా విలేజ్ కమిటీ చైర్మన్ లౌడియా రెడ్డి నాయక్ మాట్లాడుతూ.. పేరుకే శిలాఫలకాలు ఏర్పాటు చేసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం కాకుండా, వాటికి అనుగుణంగా పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. శంకుస్థాపన చేసిన పనులు పూర్తికాకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.

ఇకపై కొత్తగా శంకుస్థాపనలు చేయడం కంటే ఇప్పటికే శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేయడంపై దృష్టి సారించాలని రెడ్యా నాయక్ సూచించారు. జీకే తండా––బొద్దాయా నాయక్ తండా రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తండావాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి నర్సింగ్ నాయక్. శివరాం నాయక్. మైపాల్ నాయక్ విలేజ్ కమిటీ చైర్మన్ లౌడియా రెడ్యా నాయక్. సంతోష్ నాయక్. దేవదాస్ నాయక్. జయేందర్ నాయక్. లు పాల్గొన్నారు

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలి.




**మెండోరా, ముప్కాల్, సెప్టెంబర్ 1** కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని ( ఒపీస్ ) వెంటనే పునరుద్ధరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ. రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1ను పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని టీజీజేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండలంలోని బుస్సాపూర్ పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఓ. రమేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత కాలయాపన చేయడం సరికాదన్నారు. కొత్త పెన్షన్ విధానం కారణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 30 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవలు అందించిన అనంతరం అరకొర పెన్షన్‌తో జీవనం సాగించాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీ డీఏలను సైతం ప్రభుత్వం సకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 10న హైదరాబాద్‌లో మహాధర్నా టీజీజేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ శాస్త్రి స్టేడియంలో నిర్వహించనున్న ధర్నాను ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఓ. రమేష్ పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, గంగాధర్, కవిత, శారద, రాజ్యలక్ష్మి, సుజాత, అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**5,500 జరిమానా విధించిన ఐదవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వరూధిని...**

**ప్రజా జ్యోతి.,బోధన్ సెప్టెంబర్ 01..** బోధన్ డివిజన్ కొటగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితుడైన నెనావత్ రాములు (44) వృత్తి కూలీ, జల్లపల్లి ఫారం గ్రామం, పోతంగల్ మండలానికి చెందిన వ్యక్తికి ఐదవ అదనపు జిల్లా,సెషన్స్ కోర్టు న్యాయమూర్తి వరుధిని మంగళవారం ఓపెన్ కోర్టులో తీర్పు వెలువరించారు. నా.జ.చీశీ.115/2025, జతీ.చీశీ.20/2025, కొటగిరి పోలీస్ స్టేషన్లో దీచీ సెక్షన్లు 103(1), 303(2) కింద నమోదైన ఈ కేసులో పోలీసుల దర్యాప్తులో సేకరించిన సాక్ష్యాధారాలను న్యాయస్థానంలో సమర్థవంతంగా ప్రవేశపెట్టడంతో నిందితుడిపై నేరం రుజువైంది. నేరం రుజువు కావడంతో గౌరవ న్యాయస్థానం దీచీ సెక్షన్ 103(1) కింద జీవిత ఖైదు, రూ.5,000/- జరిమానా, అలాగే దీచీ సెక్షన్ 303(2) కింద 3 సంవత్సరాల కారాగార శిక్ష మరియు రూ.500రూపాయల జరిమానా విధించింది. మొత్తం రూ.5,500/- జరిమానా విధించగా, రెండు శిక్షలను ఏకకాలంలో అమలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసులో చార్జిషీట్ దర్యాప్తు అధికారిగా,బ్రీఫింగ్ ఆఫీసర్‌గా ఆర్.కృష్ణ రుద్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వ్యవహరించగా ఎస్ఐ శ్రీనివాస్ పోలీస్ స్టేషన్ కేసును కోర్టులో సమర్థవంతంగా సమన్వయం చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.గంగారెడ్డి న్యాయస్థానంలో కేసును సమర్థవంతంగా వాదించారు. కేసు విచారణలో బోధన్ లైజన్ ఆఫీసర్ ప్రభుచరణ్, భాస్కర్ చౌదరి,ూజ-64, అలాగే జ.ఐ.నా.లు జయపాల్,ూజ-2935, సాయన్న,ూజ-165 కోర్టు విధులను సమర్థవంతంగా నిర్వహించారు. నిందితుడికి శిక్ష పడే విధంగా కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి, పటిష్టమైన సాక్ష్యాధారాలను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టిన దర్యాప్తు అధికారులు, బ్రీఫింగ్ ఆఫీసర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, లైజన్ ఆఫీసర్, కోర్టు సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

# ధర్నా విజయవంతం చేయండి




**ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 1** అర్హులైన ప్రతి బీడీ కార్మికురాలికి చేయూత పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల కేంద్రంలో మంగళవారం రోజు పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని ఈనెల ఐదున మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాకముందు కెసిఆర్ ప్రభుత్వం బీడీ కార్మికులకు కటాఫ్ డేట్ పెట్టి రాకుండా బీడీ కార్మికుల పొట్ట కొడుతుందని చెప్పి తాము అధికారంలో కిరాగానే కటాఫ్ డేట్ ఎత్తివేసి ప్రతి బీడీ కార్మికురాలికి చేయుత ద్వారా రూపాయలు 4000 పెన్షన్ అందజేస్తామని హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు అధికారంలోకి వచ్చాక బీడీ కార్మికులకు మొండి చేయి చూపారని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఎలాంటి షరతులు పెట్టకుండా పెన్షన్ అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు సమావేశంలో.తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు కే రాజేశ్వర్ జిల్లా నాయకులు ఎస్ కిషోర్ తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ధర్పల్లి మండల కమిటీ అధ్యక్షులు ఆశన్న సిపిఐ ఎంఎల్ మాస్ ల్యాండ్ డివిజన్ నాయకులు ఆర్ దామోదర్ లు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవానికి సిద్ధమైన నూతన పంచాయతీ భవనం




**ప్రజాజ్యోతి, ఏర్గట్ల, సెప్టెంబర్ 01:** ఏర్గట్ల మండలంలోని బట్టాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ఈ నేపథ్యంలో మంగళవారం పీఆర్ ఏఈ షరీఫ్, స్థానిక సర్పంచ్ భూషణవేణి ప్రవీణ్ యాదవ్, ఉపసర్పంచ్ మూడ్ దయానంద్‌తో కలిసి నూతన పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా భవనం నిర్మాణ పనులు, మౌలిక వసతులను పరిశీలించారు. నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం త్వరలోనే ప్రారంభం కానున్నట్లు పీఆర్ ఏఈ షరీఫ్ తెలిపారు. భవనం అందుబాటులోకి వస్తే గ్రామ ప్రజలకు పంచాయతీ సేవలు మరింత సులభతరం కానున్నాయని పేర్కొన్నారు.

# తల్లిని చంపిన కొడుకుకి జీవిత ఖైదు...

**ప్రజా జ్యోతి.బోధన్ సెప్టెంబర్ 01..** తల్లిని చంపిన కొడుకుకు జీవిత ఖైదు విధిస్తూ ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి వరూధిని మంగళవారం తీర్పు వెల్లడించారు. కేసు వివరాల ప్రకారం పోతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారం కు చెందిన తన తల్లి మంగ్లీ బాయి ఒంటిపై ఉన్న ఆభరణాల కోసం తన తల్లిని తమ్ముడు రాములు హత్య చేసినట్లు 28జనవరి 2025సంవత్సరంలో మంగ్లీ బాయి మరో కుమారుడు నేనావత్ ముకుంద్ కోటగిరి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం బోధన్ పట్టణంలోని న్యాయస్థాన సముదాయ భవనంలో పీపీ గంగారెడ్డి సమక్షంలో విచారణ చేపట్టిన ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి వరూధిని నిందితులు రాములకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించారు. కేసులో లైజన్ ఆఫీసర్ ప్రభుచరణ్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రుద్రూర్ సీఐ కృష్ణ ఉన్నారు.

# ప్రమాద బాధితుడికి పద్మశాలి సంఘం ఆర్థిక చేయూత

**రూ.70 వేల ఆర్థిక సహాయం అందజేత**



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** ఇటీవల విద్యుత్ ప్రమాదంలో స్థంభంపై నుంచి పడిపోయి నడుముకు తీవ్ర గాయాలైన రెమ్మ రణధీష్‌కు తాళ్ళరాంపూర్ పద్మశాలి సంఘం అండగా నిలిచింది. చికిత్స పొందుతున్న రణధీష్‌కు ఆర్థికంగా తోడ్పాటు అందించేందుకు సంఘ సభ్యులు తమ వంతుగా నిధులు సమకూర్చారు. ఈ మేరకు సంఘ సభ్యులు సమకూర్చిన రూ.70 వేల ఆర్థిక సహాయాన్ని మంగళవారం రణధీష్‌కు అందజేశారు. ప్రమాదంలో గాయపడిన రణధీష్‌కు ప్రస్తుతం చికిత్స కొనసాగుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చులకు కొంతమేర అండగా నిలిచేందుకు ఈ సహాయం అందించినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహకారం అందించడం ద్వారా సామాజిక బాధ్యతను చాటుకోవాలని సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు చిలివేరి సంతోష్, సెక్రటరీ గుడ్ల సాయిరాం, క్యాషియర్ అడిచర్ల జనార్ధన్, కార్యవర్గ సభ్యులు ఎనుగందుల పూర్ణానందం, చాట్ల జనార్ధన్, జిందం వినాయక్, రాంపల్లి సాయి కిరణ్, బాస శేఖర్, సభ్యులు కంటం మహేందర్, రాంపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరుల సమస్యలపై ఎమ్మెల్యే భూపతిరెడ్డి తక్షణమే స్పందన

ఇందల్వాయి ప్రెస్ క్లబ్‌కు ఎకరం ప్రభుత్వ భూమి కేటాయింపునకు చర్యలు



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) సెప్టెంబర్. 1** మండల విలేకరుల సమస్యలపై ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి తక్షణమే స్పందించారు. ఇందల్వాయి ప్రెస్ క్లబ్ సభ్యులకు భూమి కేటాయించాలని తహసీల్దార్ (ఎమ్మార్వో) బాలయ్యను ఫోన్‌లో ఆదేశించారు. ఇందల్వాయి మండల విలేకరుల సంఘం అధ్యక్షులు నరసయ్య ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి విలేకరుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ప్రెస్ క్లబ్‌కు సొంత స్థలం లేకపోవడం, విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ప్రభుత్వ భూమిని గుర్తించి, సర్వే నిర్వహించి, ఎలాంటి ఆటంకాలు లేకుండా సుమారు ఎకరం భూమిని ఇందల్వాయి ప్రెస్ క్లబ్ సభ్యులకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ బాలయ్యను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తహసీల్దార్ బాలయ్య వెంటనే స్పందించి, ప్రభుత్వ భూమిని గుర్తించి సర్వే నిర్వహించి, నిబంధనల ప్రకారం విలేకరులకు భూమి కేటాయింపునకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు వివరించారు. విలేకరుల సమస్యలను ఎమ్మెల్యే భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి, భూమి ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టడం పట్ల ఇందల్వాయి మండల విలేకరులు హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించేందుకు ముందుకు వచ్చిన ఎమ్మెల్యేకు విలేకరుల సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందల్వాయి మండల విలేకరుల సంఘం అధ్యక్షులు నరసయ్య, ఉపాధ్యక్షులు జితేందర్, వైకుంఠం, మధుసూదన్ రెడ్డి, శ్రీధర్, పి. నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎస్ అంతం . . . ఓపీఎస్ సొంతం

## కలెక్టరేట్ లో టీజీఈజేఏసీ భాగస్వామ్య సంఘాల ఆధ్వర్యంలో నిరసన

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి :** సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో సీపీఎస్ రద్దు, ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై మంగళవారం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు నిరసన చేపట్టారు. ఈ నిరసనకు టీజీఈజేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో?జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్ కుమార్ అధ్యక్షతన వహించగా, టీజీఈజేఏసీ భాగస్వామ్య సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, టీఎన్జీవో అన్ని యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు, అన్ని శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు, అన్ని శాఖల ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, అంగన్వాడి, డీఆర్డీఏ, ఎస్ఈఆర్పీ, ఐకేపీ ఉద్యోగులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ నాశెట్టి సుమన్



కుమార్ ప్రసంగిస్తూ 2004 సంవత్సరం తదుపరి చేరిన ఉద్యోగులందరికీ గుదిబండల మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్) అంతమై పాత పెన్షన్ విధానం అమలయ్యేంత వరకు ఈ పోరాటాన్ని ఆపేది లేదన్నారు. పెండింగ్ సమస్యలపై టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10వ తేదీన ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన మహాధర్నా కార్యక్రమానికి ఉద్యమ స్ఫూర్తితో తరలిరావాలని, సీపీఎస్ అంతం ఓపీఎస్ పంతం, పెండింగ్ సమస్యల పరిష్కారం కావాలని నినాదాలు చేశారు. ఈ సమావేశానికి టీజీఈజేఏసీ భాగస్వామ్య సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్, సహాధ్యక్షులు పెద్దోళ్ళ నాగరాజు, టిఎన్జీవో ఉపాధ్యక్షులు సంజీవయ్య, అతిక్ అహ్మద్, శివకుమార్, మాణిక్యం, అన్నీ శాఖల ఉద్యోగులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 1000 రోజులు.. కాంగ్రేస్ హామీలు గాలిలోనే!

## -కాంగ్రెస్ పాలనపై మాజీ ఎమ్మెల్యే షకీల్ విమర్శించారు...

**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 01.** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో పూర్తిగా విఫలం అయ్యింది అని బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్అమీర్ విమర్శించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తి చేయకపోవడంతో వాటిని ఎండగట్టే దిశలో బీఆర్ఎస్ పార్టీ వారం రోజులపాటు నియోజకవర్గాల్లో నిరసనలు వ్యక్తం చేస్తామని మాజీ ఎమ్మెల్యే షకీల్ పేర్కొన్నారు. పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే మాట్లాడారు.కాంగ్రెస్ 1000రోజుల పాలనను ఎండగడుతూ రేపటి నుండి నిరసన కార్యక్రమాలు చేపడతున్నట్లు మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఎండగడుతూ రేపటి నుంచి వారం రోజులపాటు బోధన్ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 22-ఏ కింద నిషేధిత భూముల సమస్యతో ప్రజలు ఇబ్బందులు




పడుతున్నారని తెలిపారు.బోధన్ ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పక్క నియోజకవర్గం లో అభివృద్ధికి సహాయపడుతూ బోధన్ ప్రజలను గాలికి వదిలేసారు అని ఎత్తి చూపారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గిదావర్ గంగారెడ్డి, పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, మండల అధ్యక్షులు నర్సయ్య, శ్రీరాములు, నర్సింగ్ రావు, కౌన్సిలర్లు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# అంధుల ప్రత్యేక పాఠశాల భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తారకరామనగర్ లో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన అంధుల ప్రత్యేక పాఠశాల భవనాన్ని రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ప్రారంభించారు. అనంతరం అంధుల ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల భవనం కలియతిరిగారు. భవనంలోని వంటగది, అంధ విద్యార్థులకు ఏ విధంగా విద్యార్థులకు బోధిస్తున్నారో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా అంధ విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఏ విధంగా ఇస్తున్నారో శిక్షకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మామూలు విద్యార్థులకు విద్యా బోధించడం అనేది అతి కష్టమైన పరిస్థితులలో జరుగుతుందన్నారు. అలాంటిది 1999 నుండి అంధ విద్యార్థులను అక్కున చేర్చుకొని వారి భవిష్యత్తు తీర్చిదిద్దే దిశగా స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, కార్యదర్శి ఎస్. సిద్దయ్య, ఉపాధ్యాయ సిబ్బంది చేస్తున్న కృషి వర్ణనాతీతమన్నారు. మామూలు విద్యార్థులతో సమానంగా ఎస్ ఎస్ సి పరీక్షలు రాసే విధంగా సహకరించాలని స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్య కోరడం వారికి దివ్యాంగ విద్యార్థుల పట్ల వున్న శ్రద్ధ తెలుస్తోందన్నారు. తన వంతు బాధ్యతగా జిల్లా కలెక్టర్, విద్యాశాఖ, ఆయా అధికారులతో పాటు తన వంతు కృషి






చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం విద్యార్థుల ఉన్నతి కోసం అన్ని రకాలుగా ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇంటిగ్రేటెడ్ పాఠశాలల, మోడల్ స్కూల్స్ ఇలా చాలా రకాలుగా పాఠశాలలను ఓపెన్ చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిని సౌందర్య మాట్లాడుతూ స్నేహ సొసైటీ విద్యార్థులు వారికి అందిస్తున్న శిక్షణ ద్వారా వారు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో సైతం గుర్తింపు తెచ్చారన్నారు. ఇదే పాఠశాలలో చదువుకొని మరింత మంది దివ్యంగ, అంధ విద్యార్థులు ఉన్నతి కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఒక భాగమైన మలేరియా శాఖలో విధులు నిర్వర్తిస్తున్న నాంపల్లి రజిని తోటి విద్యార్థుల కోసం 50 వేల విరాళం ఇచ్చే స్థాయికి ఎదిగింది అంటే ఎంత నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తున్నారు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమానికి గౌరవ అతిథులుగా విచ్చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దాసరి విజయనంద రావు, దారం గంగాధర్, డాక్టర్ సవిత రాణి, సెర్ల దయానంద్, తాటి సుధాకర్ పలువురిని శాలువాలు జ్ఞాపకలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, వయోజన విద్య ఉపసంచాలకులు పురుషోత్తం, 18వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి రమేష్, ఏఎంసి చైర్మన్ ముప్పగంగారెడ్డి, అమృతపూర్ గంగాధర్, మూత జనార్ధన్ ఖ్యాతం హనుమాన్లు, గూడ శ్రీనివాస్ రెడ్డి, జలంధర్ కనకయ్యలు పాల్గొన్నారు. అంధ విద్యార్థులు, అంద విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఫుల్ మారథాన్ రన్ లో మెడల్స్ సాధించిన సిబ్బందిని అభినందించిన సీపీ

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి :** హైదరాబాద్ లోనీ నెక్లెస్ రోడ్ నుండి గచ్చిబౌలి స్టేడియం వరకు ఫుల్ మారథాన్ రన్ లో పాల్గొని మెడల్స్ సాధించిన సిబ్బందిని పోలీస్ కమిషనర్ సాయిచైతన్య అభినందించారు. గత నెల 30న ఆదివారం హైదరాబాద్లో జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫుల్ మారథాన్లో రన్, నెక్లెస్ రోడ్ నుంచి గచ్చిబౌలి స్టేడియం వరకు నిర్వహించిన 42.195 కిలోమీటర్ల ఫుల్ మారథాన్ను విజయవంతంగా పూర్తి చేసి మెడల్స్ అందుకున్నారు. మహిపాల్ 5 గంటల 05 నిమిషాల 41 సెకన్లలో, సతీష్ 5 గంటల 55 నిమిషాల్లో మారథాన్ను పూర్తి చేసిన పోలీసు కానిస్టేబుల్ లను గురువారం పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో సీపీ సాయిచైతన్య మెడల్స్ అందజేస్తూ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ విధులతో పాటు క్రీడల్లోనూ రాణించి జిల్లా పోలీస్ శాఖకు పేరు తెచ్చినందుకు సిబ్బందిని అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయి పోటీల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. వారి కృషి,పట్టుదల పోలీస్ శాఖలోని ఇతర సిబ్బందికి స్ఫూర్తిదాయకమన్నారు. కానిస్టేబుల్ పిల్లి మహిపాల్ ఇప్పటికే 10కి పైగా రన్నింగ్ ఈవెంట్లలో పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. రన్నింగ్పై ఉన్న ఆసక్తితో నిరంతరం సాధన చేస్తున్న మహిపాల్ అక్టోబర్లో ఢిల్లీలో నిర్వహించనున్న వేదాంత హాఫ్ మారథాన్లో కూడా పాల్గొనడానికి సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్.టి.శేఖర్ బాబు పాల్గొన్నారు.




## నాగంపేట్ లో నూతన గ్రామ పంచాయతీ భవనానికి స్లాబ్ పనులు ప్రారంభం.



**ముప్కాల్, ప్రజాజోతి, సెప్టెంబర్ 1** ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనానికి శుక్రవారం స్లాబ్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి గంగాధర్, ఉప సర్పంచ్ పంతంగి మదన్ కుమార్, ఎంపీవో మధుకర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి మంచిర్యాల కవిత, వార్డు సభ్యులు గొల్ల ముత్తన్న, భూమేష్, సాయి గణేష్, కాంట్రాక్టర్ జావీద్ భాయ్, గ్రామస్తులు ఎం. ముత్యం, జి. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముప్కాల్ కేజీబీవీ విద్యార్థినులకు జామెట్రీ బాక్సుల పంపిణీ



**ముప్కాల్, ప్రజాజోతి, సెప్టెంబర్ 1** ముప్కాల్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినులకు నిజామాబాద్ వినాయక నగర్ తపాలా కార్యాలయ రిటైర్డ్ ఉద్యోగి బి. మధుసూదన్ రావు జామెట్రీ బాక్సులు, ఎక్కాల పట్టికలను పంపిణీ చేశారు.విద్యార్థినుల చదువుకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో వాటిని అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జి. వినోద, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు

## ఏర్గట్లలో బీఆర్ఎస్ మండల స్థాయి సన్నాహక సమావేశం

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల, సెప్టెంబర్ 1:** ఏర్గట్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, నిరుద్యోగులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు, గ్రామాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు అందిస్తాం

**డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో



ఏర్పాటు చేసి 1000రోజులు గడిచిన సందర్భంగా ప్రజలందరి ఆశీస్సులు తమ ప్రభుత్వం పై ఉండాలని ఆకాంక్షించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావు పై తీవ్ర విమర్శలు చేసారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు శరత్, తార చంద్ నాయక్, రత్నాకర్ గౌడ్, సాయి గోపాల్, కోశాధికారి భక్త వత్సలం, జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జావీద్ అక్రమ్, నగర మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవతి, వాహీద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందూర్ అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు కవితకు లేదు

**. . . బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 1 ప్రజాజ్యోతి :** ఇందూర్ అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు కవితకు లేదని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దంపల్లి జ్యోతిలు తెలంగాణ రక్షణసేన అధినేత కల్వకుంట్ల కవిత ఎంపీ అర్వింద్ పై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో మాధవ్‌నగర్ ఆర్వోబీ పనులు ఎందుకు ప్రారంభం కాలేదని ప్రశ్నించారు. కేంద్రం నుంచి ఎంపీ ధర్మపురి అర్వింద్ నిధులు మంజూరు చేయించినప్పటికీ,రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు కేటాయించకుండా ఏళ్ల తరబడి జాప్యం చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. పదేళ్లు రాష్ట్రాన్ని జలగల్లా పీల్చి పిప్పి చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి గల్లీ స్థాయి కాంట్రాక్టుల వరకు కమీషన్ల ఆరోపణలు ఎదుర్కొన్న మీకు అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడుందని ప్రశ్నించారు. ఏడేళ్లలో ఎంపీ అర్వింద్ ఒక్క రూపాయి తీసుకురాలేదని కవిత మాట్లాడటం పచ్చి అబద్ధమని స్రవంతి రెడ్డి మండిపడ్డారు. అమృత్ భారత్ పథకం కింద నిజామాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ, మాధవ్‌నగర్, మామిడిపల్లి, అడవి మామిడిపల్లి, అర్సపల్లి, జానకంపేట్, ఇందల్వాయి ప్రాంతాల్లో ఆర్వోబీలు, ఆర్‌యూబీలు, జిల్లా విద్యార్థుల భవిష్యత్తు కోసం రెండు కేంద్రీయ విద్యాలయాలు, రెండు నవోదయ విద్యాలయాలతో పాటు కేంద్రం నుంచి వచ్చిన అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల కళ్ల ముందే ఉన్నాయని ఇన్ని అభివృద్ధి పనులు కనిపిస్తున్నా కవితకు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. పసుపు బోర్డు రైతుల కల అని రాజకీయ విమర్శలకు బొమ్మ కాదు అని స్రవంతిరెడ్డి అన్నారు. పసుపు బోర్డు అనేది మెడలో వేసుకునే బోర్డు కాదని, అది నిజామాబాద్ పసుపు రైతులు తరతరాలుగా కన్న కల అని స్రవంతి రెడ్డి అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఏం చేసిందో ప్రజలకు తెలుసని,ఇప్పుడు పసుపు




బోర్డు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. లిక్కర్ బాటిళ్ల రేట్లు పెంచడం తెలిసిన వారికి రైతుల చెమట విలువ, పంటకు మద్దతు ధర విలువ ఎలా తెలుస్తుందని ఘాటుగా విమర్శించారు. అధికారం కోల్పోయిన తర్వాత ఫ్రస్ట్రేషన్‌తో కవిత దిగజారి మాట్లాడుతున్నారని విమర్శించారు. కొత్త రాజకీయ వేదికలు ఏర్పాటు చేసుకున్నంత మాత్రాన గతంలో ఎదుర్కొన్న ఆరోపణల నుంచి తప్పించుకోలేరని అన్నారు. ఇందూరు ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ప్రజల తీర్పు ఇప్పటికే స్పష్టమైందని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసమే కవిత పాంచజన్యం పేరుతో సభ నిర్వహించి రాజకీయ నాటకాలు ఆడారని మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దంపల్లి జ్యోతి విమర్శించారు. ఇందూరు కోడలినని చెప్పుకునే కవిత ప్రజలతో నిజమైన అనుబంధం ఉంటే మాటల్లో కాదు, చేతల్లో చూపించాలని అన్నారు. కవిత కార్చే మొసలి కన్నీళ్లను ఇందూరు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. ఇందూరు గడ్డ బీజేపీకి కంచుకోట అని ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని, మా ఎంపీపై మరోసారి అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన సమాధానం చెబుతార దంపల్లి జ్యోతి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు చింత ప్రసన్న రెడ్డి, ఇప్పకాయల సుమిత్ర దేవి, పులగం వైష్ణవి, కల్పే అర్చన, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వనిత, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీలు పచ్చి మోసం...





-మొదటిపేజీ తరువాయి

బాల్కొండ నియోజకవర్గంలోనూ లింబాద్రి నరసింహస్వామి సాక్షిగా కాంగ్రెస్ అభ్యర్థి హామీ ఇచ్చి మాట తప్పారని ఆరోపించారు.

**మహిళలకు రూ.82,500 బాకీ**

18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని వేముల అన్నారు. ఈ లెక్కన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఒక్కో మహిళకు రూ.82,500 బాకీ పడిందని పేర్కొన్నారు. అర్హులైన మహిళా విద్యార్థినులకు ఉచిత స్కూటర్ల పంపిణీ హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని విమర్శించారు. కళ్యాణలక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామని చెప్పి అమలు చేయలేదని, బాల్కొండ నియోజకవర్గంలో ఇప్పటికే చెక్కులు పొందిన సుమారు 5 వేల మంది ఆడబిడ్డలకు తులం బంగారం బాకీ ఉందని తెలిపారు.

**రైతులకూ హామీలే.. బాకీలే!**

ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇస్తామని హామీ ఇచ్చి, పాత పథకం కింద అందాల్సిన మొత్తాన్ని కూడా సక్రమంగా చెల్లించలేదని వేముల ఆరోపించారు. నాలుగు ఎకరాలున్న రైతుకు రైతు భరోసా కిందనే దాదాపు రూ.1.02 లక్షలు బాకీ ఉన్నాయని పేర్కొన్నారు. రూ.2 లక్షల వరకు పూర్తిస్థాయి రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేశారని విమర్శించారు. వడ్ల కొనుగోలుపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ అన్ని రకాల ధాన్యానికీ ఇస్తామని చెప్పి, ప్రస్తుతం నిబంధనల పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ లెక్కన ఎకరానికి రూ.12,500 చొప్పున గత ఆరు పంటలకు కలిపి ఒక్కో రైతుకు రూ.75 వేల వరకు బోనస్ బాకీ ఉందన్నారు.

**పింఛన్ల పెంపు హామీ ఎక్కడ?**

వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులకు ప్రస్తుతం అందుతున్న రూ.2 వేల పింఛన్‌ను రూ.4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదని వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. పెంచాల్సిన రూ.2 వేల చొప్పున లెక్కిస్తే ఒక్కో లబ్ధిదారుడికి రూ.66 వేల వరకు బాకీ పడ్డారని తెలిపారు. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ఇస్తామని చెప్పి ఆ హామీని కూడా విస్మరించారని, ఒక్కో దివ్యాంగుడికి రూ.66 వేల వరకు బకాయి ఉందని పేర్కొన్నారు.

**కూలీలు, ఆటో డ్రైవర్లకూ అన్యాయం**

ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామని చెప్పి రెండేళ్లకు రూ.24 వేలు బాకీ పడ్డారని వేముల తెలిపారు. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేల చొప్పున రెండేళ్లకు రూ.24 వేలు చెల్లించాల్సి ఉందన్నారు.

**విద్యార్థులు, నిరుద్యోగుల పరిస్థితి దయనీయం**

విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డులు ఇస్తామని చెప్పినా అమలు చేయలేదని ఎమ్మెల్యే విమర్శించారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చకపోవడంతో ఒక్కో నిరుద్యోగికి రూ.1.32 లక్షల వరకు బాకీ పడ్డారని తెలిపారు. గత ప్రభుత్వం నుంచి పెండింగ్‌లో ఉన్న దాదాపు రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు.

**కాంగ్రెస్ హామీలపై బీఆర్ఎస్ సమరశంఖం**

రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ రాష్ట్ర పిలుపు మేరకు బాల్కొండ నియోజకవర్గంలో ఉద్యమాలను ఉధృతం చేస్తున్నట్లు వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రకటించారు.

సెప్టెంబర్ 2: ఆరు గ్యారెంటీల వైఫల్యాలపై బాల్కొండ మండల కేంద్రంలో నిరసన.

సెప్టెంబర్ 3: వ్యవసాయ సంక్షోభం, రైతు సమస్యలపై వేల్పూర్ క్రాస్‌రోడ్ వద్ద భారీ పోరాట కార్యక్రమం.

సెప్టెంబర్ 4: మహిళలకు నెలకు రూ.2,500, పింఛన్ల పెంపు, తులం బంగారం, కొత్త బీడీ పింఛన్ల మంజూరు తదితర సమస్యలపై మోర్తాడ్‌లో మహిళా సదస్సు.

సెప్టెంబర్ 5: విద్యార్థులు, యువత సమస్యలు, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై భీమ్‌గల్‌లో బైక్ ర్యాలీ, భారీ బహిరంగ సదస్సు.

సెప్టెంబర్ 7: కాంగ్రెస్ ప్రకటించిన 420 హామీలు, ఆరు గ్యారెంటీల అమలుపై అన్ని మండల కేంద్రాల్లోని ప్రజావాణిలో అధికారులకు ప్రజల తరఫున అధికారిక ఫిర్యాదుల సమర్పణ.

**ప్రజలు ఉద్యమంలో భాగస్వాములు కావాలి**

ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని వేముల ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, యువతతో పాటు నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అలీసాగర్‌లో అధికారుల మట్టి ప్రయోగం!

-మొదటిపేజీ తరువాయి

లేని సమయంలో వాటిని తొలగించే అవకాశం ఉంటుందని, ఈ మాత్రం ఆలోచన కూడా లేకుండా ఇరిగేషన్ అధికారులు మట్టితో కట్టలు వేయడం ఏమిటని నిలదీశారు. మట్టితో వేసిన కట్టలు ఇప్పటికే రెండుసార్లు తెగిపోవడంతో చెరువులోకి మట్టి చేరి పూడిక పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టాలని సూచిస్తుంటే ఇరిగేషన్ అధికారులు మట్టికట్టలు వేసి చెరువుల్లోకి మరింత మట్టి చేరే పరిస్థితి కల్పిస్తున్నారని ఆరోపించారు. రైతులు వేసిన పంటలకు సాగునీరు అందించాల్సిన అధికారులు అందుకు భిన్నంగ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అలీసాగర్‌లోని నీరు నిజాంసాగర్ నుంచి వచ్చిన నీరు కాదని, ఇటీవల కురిసిన వర్షాలతో ప్రాజెక్టులో నిల్వైన నీటిని రైతులు వినియోగించుకోవాలని కోరుతున్నారని సూర కిరణ్ తెలిపారు.



ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌ను రైతులు ఎత్తిపోసుకునేందుకు కూడా అనుమతించకపోవడం సరికాదన్నారు.

**స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి రైతుల సమస్యను పరిష్కరించాలి.**

అలీసాగర్ ప్రాజెక్టు నీటిని రైతులు సద్వినియోగం చేసుకునేలా స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని సూర కిరణ్ డిమాండ్ చేశారు. రైతులకు సాగునీరు అందేలా ఇరిగేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రైతులు, బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ నాయకులు మేడపాటి జన్మదిన వేడుకలు...



**ప్రజా జ్యోతి బోధన్ సెప్టెంబర్ 01 :** బోధన్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఎంపీఆర్ జన్మదినం సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివ మందిరంలో స్వామి వారిని దర్శించుకుని మేడపాటి ప్రకాష్ రెడ్డితో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మేడపాటి చేతుల మీదుగా రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీఆర్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుని ఆయనకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాంచందర్, జిల్లా కార్యదర్శులు శ్రీకాంత్, రాధక్క, సోషల్ మీడియా ఇంచార్జి శ్రీధర్, పట్టణ, మండలాల అధ్యక్షులు పసులోటి గోపీకిషన్, ఇంద్రకరణ్, యోగేష్, సరీన్, గంగాధర్, సుదర్శన్, మాజీ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు గుంత గంగాధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువులో దూకి యువకుడి ఆత్మహత్య



**ప్రజా జ్యోతి బోధన్.. సెప్టెంబర్ 1.** బోధన్ మండలంలోని పెంట ఖుర్ద్ గ్రామానికి చెందిన మార్వాడి రాజు వయసు. 21. మనస్థాపంతో చెరువులు దూకి ఆత్మహత్య చేసుకున్నాడు భార్య అనారోగ్యంతో పుట్టింట్లో ఉండటంతో మనస్థాపానికి గురైన రాజు ఆగస్టు 30 రాత్రి ఇంటి నుంచి వెళ్ళాడు మరుసటి రోజు చెరువులో మృతదేహం లభించడంతో కుటుంబీకులు గుర్తించారు తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై రాజశేఖర్ తెలిపారు

# స్టేట్ అత్య పత్య రాష్ట్ర సంఘము కి జాయింట్ సెక్రటరీ బుస మహేష్ ముదిరాజ్



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి సెప్టెంబర్ 1** నిజామాబాద్ జిల్లా తెలంగాణా అత్య పత్య అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేసారు నిజామాబాదు జిల్లా వేల్పూర్ మండల్ వేల్పూర్ లో చదివి కబడ్డీ, ఖో ఖో ప్లేయర్ స్కూల్ లెవల్, ఇంటర్, డిగ్రీ ఆర్మూర్ లో చదివి వ్యాయమ ఉపాధ్యాయుడు గా ట్రేనింగ్ చేసి ఎందరినో రాష్ట్ర, జాతీయ, విద్యార్థుల తీర్చి దీదీనాడు గురులు మురళీధర్ రెడ్డి సార్, చంద్రప్రకాష్ అన్న, సాయరెడ్డి అన్న, మధు అన్న, బాబూరు శ్రీనివాస్ అన్న, ఏతోమంది సిన్నీర్స్ తోడుతో ఒలింపిక్ అసోసియేషన్ తుసుకోవడం జరిగింది అందులో జిల్లలో మరియు రాష్ట్ర స్థాయి లో మంచి అసోసియేషన్ సెక్రటరీ మంచి పనిపాతూడుగా చెందిన బుస మహేష్ ముదిరాజ్ చోటు సాధించారు తెలంగాణా జాయింట్ ప్రధాన కార్యదర్శి అత్య పత్య అసోసియేషన్ అధ్యక్షులు ఇప్ప నర్సింహా నాయుడు, అసోసియేషన్ అధ్యక్షులు అశోక్ గౌడ్, ఉప అధ్యక్షులు దత్తు, జాయింట్ సెక్రటరీ అన్వేష్, అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలియ జేశారు

# జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు: ఎర్రపాటి శ్రీనివాస్

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 1:** ఇందల్వాయి మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించి, అనంతరం బదిలీపై ఆర్మూర్‌కు వెళ్లిన ఎర్రపాటి శ్రీనివాస్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, ఇందల్వాయి పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సీహెచ్ కిషోర్‌ను ఈసీ మెంబర్‌గా ఎన్నుకున్నందుకు ఇందల్వాయి, డిచ్‌పల్లి, జగ్గంపల్లి, ధర్పల్లి మండలాలకు చెందిన తన తోటి కానిస్టేబుళ్లకు శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా తనను, ఈసీ మెంబర్‌గా కిషోర్‌ను ఎన్నుకున్న ప్రతి ఒక్కరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తామని ఎర్రపాటి శ్రీనివాస్, సీహెచ్ కిషోర్ తెలిపారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.



# 'కవితా.. నిరాధార ఆరోపణలు మానుకో..!'

**కేసీఆర్‌తో నిన్ను కలపడానికి ప్రయత్నించా..**
**విడదీయడానికి కాదు--**
**పార్టీ లైన్ దాటిన తర్వాతే కవితను కేసీఆర్ సస్పెండ్ చేశారులి**
**టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచే మా కుటుంబం పార్టీతోనే ఉంది**
**కాంగ్రెస్‌తో మంతనాలు చేశానన్న ఆరోపణలను ఖండించిన వేముల**
**కవిత కాంగ్రెస్‌తో రహస్యంగా మంతనాలు చేయలేదని చెప్పగలరా?**
**స్వలాభం కోసం వ్యక్తిగత ప్రతిష్ట దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదు**
**కేసీఆర్‌కు దగ్గరగా ఉన్న నేతలను కవిత టార్గెట్ చేస్తున్నారు**



**ప్రజాజ్యోతి, భీంగల్ సెప్టెంబర్ 1:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో తనకు విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నించానంటూ కవిత చేసిన వ్యాఖ్యలను బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. తాను కవితను కేసీఆర్‌తో కలిపేందుకు ప్రయత్నించానే తప్ప, వారిని విడదీయడానికి ఎప్పుడూ ప్రయత్నించలేదని స్పష్టం చేశారు. కవిత చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని అన్నారు.

**కేసీఆర్‌కు అన్నీ తెలుసు**

కవితను కేసీఆర్‌తో తాను కలపడానికి చేసిన ప్రయత్నాల గురించి కేసీఆర్‌కు పూర్తిగా తెలుసని వేముల పేర్కొన్నారు. కవిత పార్టీ లైన్ దాటి వ్యవహరించిన తర్వాతే కేసీఆర్ ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారని తెలిపారు. ఈ విషయంలో వాస్తవాలను ప్రజలు గమనించాలని అన్నారు.

టీఆర్ఎస్‌తో మా కుటుంబానికి తొలి నుంచే అనుబంధం ఉందని తాను, తన తండ్రి వేముల సురేందర్‌రెడ్డి టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులమని వేముల ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిన నాటి నుంచే పార్టీతో కొనసాగుతున్నామని చెప్పారు. తెలంగాణ ఉద్యమం, పార్టీ బలోపేతంలో తమ కుటుంబం మొదటి నుంచి భాగస్వామిగా ఉందన్నారు. "బీఆర్ఎస్ అంటేనే ప్రశాంత్‌రెడ్డి.. ప్రశాంత్‌రెడ్డి అంటేనే బీఆర్ఎస్" అని వేముల వ్యాఖ్యానించారు. కవిత మధ్యలో రాజకీయాల్లోకి వచ్చారని, ఇప్పుడు మధ్యలోనే పార్టీకి దూరమయ్యారని విమర్శించారు.

**కాంగ్రెస్‌తో మంతనాలపై సవాల్**

తాను కాంగ్రెస్ నాయకులతో మంతనాలు చేశానంటూ కవిత ఆరోపించడం సరికాదని వేముల అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో తాను ఎవరితోనూ కాంగ్రెస్‌లో మంతనాలు చేయలేదని, లింబాద్రి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో నిలబడి చెబుతున్నానని తెలిపారు "కవిత కాంగ్రెస్‌తో మంతనాలు చేయలేదని చెప్పగలరా? కాంగ్రెస్ నాయకులతో రహస్యంగా మాట్లాడలేదని చెప్పగలరా?" అంటూ ప్రశ్నించారు. తనపై నిరాధార ఆరోపణలు చేసే హక్కు కవితకు లేదని స్పష్టం చేశారు.

**కేసీఆర్‌కు దగ్గరగా ఉన్న వారినే టార్గెట్**

టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులుగా ఉన్న జగదీశ్వర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, హరీశ్‌రావు, తనలాంటి నేతలను కవిత టార్గెట్ చేస్తున్నారని వేముల ఆరోపించారు. కేసీఆర్‌కు దగ్గరగా ఉన్న నాయకత్వాన్ని బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రత్యక్షంగా బీఆర్ఎస్ నాయకత్వాన్ని బలహీనపరిచి, పరోక్షంగా అధికార పార్టీకి కవిత న్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

**సింపతీ కోసం కన్నీళ్లు.. అది ఆమె విజ్ఞతకే వదిలేస్తా**

కవిత సభలో కన్నీళ్లు పెట్టుకోవడంపై కూడా వేముల స్పందించారు. రాజకీయంగా సింపతీ పొందేందుకు చేసిన ప్రయత్నంగా అది కనిపిస్తోందని, అయితే ఈ విషయాన్ని ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. కవిత చేస్తున్న వ్యాఖ్యలు, చర్యల వల్ల కేసీఆర్ ఎంత మనోవేదనకు, మానసిక క్షోభకు గురవుతున్నారో ఒక బిడ్డగా ఆమె ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌పై విమర్శలు చేసినా బాధపడలేదు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులపై కవిత విమర్శలు చేసినప్పుడు ఆశ్చర్యపోలేదని, అయితే తనపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం మాత్రం బాధ కలిగించిందని పేర్కొన్నారు.

**కవితను ఎమ్మెల్సీ చేయడంలో నా పాత్ర కేసీఆర్‌కు తెలుసు**

కవితను రెండుసార్లు ఎమ్మెల్సీగా చేయడంలో తన పాత్ర ఏమిటో కేసీఆర్‌కు బాగా తెలుసని వేముల తెలిపారు. పార్టీ కోసం, కేసీఆర్ నాయకత్వం కోసం తాను చేసిన సేవలు అధినేతకు పూర్తిగా తెలుసన్నారు. ఇప్పటివరకు కవితపై కేసీఆర్ బిడ్డగా గౌరవం ఉండేదని, అయితే తాజాగా ఆమె చేసిన వ్యాఖ్యలతో ఆ గౌరవాన్ని తానే కోల్పోయారని వేముల ప్రశాంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

# కేసీఆర్ నామస్మరణ మాని.. హామీలు అమలు చేయండి!

**రెడ్ రిబ్బన్ కటింగ్‌లు తప్ప రేవంత్ చేసిందేమీ లేదు**
**బీఆర్ఎస్ నిర్మించిన బ్రిడ్జిలకు ప్రారంభోత్సవాలా?**
**కేసీఆర్ దిశానిర్దేశంతోనే ప్రజా సమస్యలపై పోరాటాలు**
**కాంగ్రెస్ అవినీతి, భూదందాలపై రాజీలేని పోరాటం**
**మూసీ ప్రక్షాళన పేరుతో భారీ కుంభకోణం**
**లగచర్ల, ఫ్యూచర్ సిటీ భూముల వ్యవహారంపై పోరాడుతున్నాం**
**బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఫైర్**



**ప్రజాజ్యోతి, ప్రతినిధి సెప్టెంబర్ 1:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిత్యం కేసీఆర్ నామస్మరణ, ఆయనపై విమర్శలు చేయడం మానుకుని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై దృష్టి సారించాలని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి హితవు పలికారు. కేసీఆర్ ప్రజలకు ఏమీ చేయలేదని, రాజీనామా చేయాలని సీఎం మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మూసీ నదిపై నిర్మించిన వంతెనను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించడాన్ని ప్రస్తావిస్తూ.. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు రిబ్బన్ కటింగ్‌లు చేస్తూ వాటిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని వేముల ఆరోపించారు. అభివృద్ధి గురించి మాట్లాడకుండా అక్కడ కూడా కేసీఆర్‌పై విమర్శలు చేయడానికే సీఎం సమయం కేటాయించారని ఎద్దేవా చేశారు.

**కేసీఆర్ దిశానిర్దేశంతో ప్రజా పోరాటాలు**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తున్నామని వేముల తెలిపారు. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ సంపూర్ణ బాధ్యతతో వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ మేధోమథనం, వ్యూహాత్మక దిశానిర్దేశం మేరకే పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజల పక్షాన పోరాడుతున్నారని తెలిపారు.

**అవినీతి, భూదందాలపై పోరాటం**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను బీఆర్ఎస్ ఎండగడుతోందని వేముల అన్నారు. ముఖ్యమంత్రి, ఆయన కుటుంబ సభ్యుల అవినీతి, భూ ఆక్రమణలపై నిరంతరం పోరాటం చేస్తున్నామని పేర్కొన్నారు. హైడ్రా పేరుతో జరుగుతున్న చర్యలు, మూసీ ప్రక్షాళన పేరుతో జరుగుతున్న వ్యవహారాలను ప్రశ్నిస్తున్నామని అన్నారు. లగచర్లలో రైతుల భూములను అన్యాయంగా లాక్కోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ప్రతిష్టాత్మక ఫార్మాసిటీని రద్దు చేసి 'ఫ్యూచర్ సిటీ' పేరుతో 14 వేల ఎకరాల విలువైన భూముల విషయంలో జరుగుతున్న పరిణామాలను ప్రజల ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ నాయకుల భూ వ్యవహారాలపై కూడా బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని, మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మిత వెల్లడించినట్లు పేర్కొంటున్న రూ.200 కోట్ల భూ ఆక్రమణల అంశంతో పాటు కాంగ్రెస్ నేతల అక్రమాలను నిలదీస్తున్నామని వేముల అన్నారు. నిరుద్యోగులు, పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలపై కూడా అండగా నిలబడి పోరాటం చేస్తున్నామని తెలిపారు.

**హామీల అమలుపై చిత్తశుద్ధి చూపాలి**

ఇకనైనా సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలపై నిరాధార ఆరోపణలు, దూషణలు మానుకుని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంపై చిత్తశుద్ధి చూపాలని వేముల ప్రశాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. నిత్యం కేసీఆర్‌ను విమర్శించడమే పనిగా పెట్టుకుంటే ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పి, మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తారని అన్నారు.

# పోస్టల్ బ్యాంకింగ్ సేవలతో ప్రజలకు మరింత చేరువ

## ఘనంగా 9వ ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఫౌండేషన్ డే వేడుకలు



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని పోస్టాఫీస్ కార్యాలయంలో ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐ పి పి బి) 9వ ఫౌండేషన్ డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ప్రస్థానం, ప్రజలకు అందిస్తున్న బ్యాంకింగ్ సేవలు, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను విస్తరించడంలో పోస్టల్ శాఖ పోషిస్తున్న పాత్రపై అధికారులు, సిబ్బంది చర్చించారు. ఫౌండేషన్ డే సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వేడుకలను నిర్వహించారు. ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఏర్పాటుతో పోస్టల్ శాఖ ద్వారా బ్యాంకింగ్ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యాయని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్ సేవలు సులభంగా అందుబాటులో లేని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పోస్టల్ శాఖ ద్వారా వివిధ ఆర్థిక సేవలను అందించేందుకు ఐపిపిబి ఉపయోగపడుతోందన్నారు. సాధారణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సులభమైన విధానంలో అందించడంతో పాటు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన పెంచడంలో కూడా ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ కీలకంగా నిలుస్తోందని తెలిపారు.

**గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరం**

పోస్టాఫీసులు కేవలం ఉత్తరాలు, పార్సిళ్లకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజలకు వివిధ రకాల ఆర్థిక, బ్యాంకింగ్ సేవలను అందించే కేంద్రాలుగా మారుతున్నాయని అధికారులు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పోస్టల్ శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా వృద్ధులు, గ్రామీణ ప్రాంత ప్రజలు, బ్యాంకింగ్ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా పోస్టల్ శాఖకు అనుబంధంగా అందుబాటులో ఉన్న సేవలను వినియోగించుకునే అవకాశం ఏర్పడిందన్నారు. ప్రజలు ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ అందిస్తున్న సేవలపై అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**డిజిటల్ బ్యాంకింగ్ వైపు అడుగులు**

ప్రస్తుత కాలంలో డిజిటల్ బ్యాంకింగ్, నగదు రహిత లావాదేవీలకు ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సాంకేతిక ఆధారిత బ్యాంకింగ్ సేవలను అందించడంలో ఐపిపిబి ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని అధికారులు వివరించారు. బ్యాంకింగ్ సేవలను సామాన్య ప్రజలకు మరింత సులభతరం చేయడం, ఆర్థిక సేవలను ప్రతి వర్గానికి చేరువ చేయడం ద్వారా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంచేందుకు పోస్టల్ శాఖ కృషి చేస్తోందన్నారు. పోస్టల్ శాఖ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సేవలపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవల ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని సూచించారు. పోస్టల్ శాఖపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత పెంచే విధంగా సేవలను అందించాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

**ఘనంగా నిర్వహించిన ఫౌండేషన్ డే**

కామారెడ్డి పోస్టాఫీస్ కార్యాలయంలో నిర్వహించిన 9వ ఫౌండేషన్ డే కార్యక్రమంలో మేనేజర్ కవిత, అసిస్టెంట్ మేనేజర్ అభిమన్యు, హెడ్ పోస్టుమాస్టర్, పోస్టల్ సిబ్బంది, కామారెడ్డి సబ్ ఇన్‌స్పెక్టర్ సుజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఒకరికొకరు ఫౌండేషన్ డే శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ప్రజలకు అందిస్తున్న సేవలను మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు పోస్టల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రజలకు వేగవంతమైన, సులభమైన, నమ్మకమైన సేవలు అందించడమే లక్ష్యంగా పోస్టల్ శాఖ ముందుకు సాగుతోందని తెలిపారు. కార్యక్రమం సందర్భంగా పోస్టల్ సిబ్బందిలో ఉత్సాహం నెలకొంది. ఫౌండేషన్ డేను పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రజలకు పోస్టల్ బ్యాంకింగ్ సేవలపై మరింత అవగాహన కల్పించడంతో పాటు, ప్రతి ఒక్కరికీ ఆర్థిక సేవలు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.

# అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో బోర్గాం విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

**ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి**
**విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే**
**భవిష్యత్తు లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్ష**



**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి, 1** ఇటీవల హైదరాబాద్ లో జరిగిన అంతర్జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో నిజామాబాద్ జిల్లా విద్యార్థులు, క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం అభినందనీయని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ అంతర్జాతీయ స్థాయి పోటీల్లో నిజామాబాద్ జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించిన బిగ్ ఫైటర్స్ విద్యార్థులు తమ ప్రతిభతో సత్తా చాటగా... మోక్షిత్ గోల్డ్ మెడల్, రక్షిత సిల్వర్ మెడల్, అయాన్ష్ సిల్వర్ మెడల్, వివేక్ బ్రాంజ్ మెడల్, భగత్ బ్రాంజ్ మెడల్ సాధించి జట్టుకు గర్వకారణంగా నిలవడం పట్ల ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారిని శాలువతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.అతిపిన్న వయసులో ఉత్తమ ప్రతిభ చూపడం గొప్ప విషయమని కొనియాడుతూ.. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోచ్ నరహరి నాయక్, స్థానిక కాంగ్రెస్ పార్టీ ఫిషరీస్ చైర్మన్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, ఈగ రవీందర్ రెడ్డి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు

**మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి**



**నిజామాబాదు రూరల్, ప్రజా జ్యోతి 1** నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో సంఘ భవనాలు, ఆలయాలు, మౌలిక వసతుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తూ జారీ చేసిన ప్రొసీడింగ్స్ పత్రాలను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మంగవారం తన క్యాంపు కార్యాలయంలో ఆయా గ్రామాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్ (టి) గ్రామంలోని జగదాంబ మాత ఆలయ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణానికి గతంలో రూ .4 లక్షలు మంజూరు చేయగా .. మిగిలిన పనుల నిమిత్తం రూ.3 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు మంగళవారం ప్రొసీడింగ్ పత్రాన్ని స్థానిక సర్పంచ్ జన్ను ప్రకాష్, నాయకులు సురేష్ ల ఎమ్మెల్యే అందజేశారు ఈ సందర్భంగా ఇరువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ.. ఎమ్మెల్యేను శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగుల నిరసన



**డోంగ్లి సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి)** సీపీఎస్ రద్దు చేసి, ఓపీఎస్ను పునరుద్ధరించాలనీ, పెండింగ్లో ఉన్న పీఆర్సీ, డీఏలను వెంటనే ఉద్యోగుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేస్తూ.. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో మంగళవారం ఉద్యోగులు తహశీల్దార్ కార్యాయం ఎదుట ధర్నా చేపట్టారు. ప్రభుత్వం ఉద్యోగులకు ఎన్నకల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు రవికుమార్ మాట్లాడుతూ.. సీపీఎస్ ను రద్దుచేసి, ఉద్యోగుల భవిష్యత్తుకు భద్రత కల్పించే ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 1వ పిఆర్సి ప్రకటనను వెంటనే అమలు చేయాలనీ, పెండింగ్ డీఏలను వడ్డీతో సహా చెల్లించాలని కోరారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని వీడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉదృతంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ మండల నాయబ్ తహశీల్దార్ లు ఖలీద్, శివ రామకృష్ణ, గిర్దావర్,మురళిధర్, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది బాలరాజు, కావేరి, ప్రవీణ్, దశరథ్, జిపిఓ ల మండల అధ్యక్షులు సత్యం, నాయకులు సంతోష్, బాబు, సురేష్, నర్సింలు, రంజిత్, సంగమ్మ, మండల రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# రామారెడ్డి పీహెచ్‌సీలో నేత్రదాన ప్రతిజ్ఞ




**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి)** రామారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేత్రదాన ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది మరియు గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని నేత్రదానంపై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా. ఎం. సురేష్ మాట్లాడుతూ, నేత్రదానం ద్వారా మరణానంతరం కూడా మరొకరి జీవితంలో వెలుగును నింపవచ్చని తెలిపారు. ఒక వ్యక్తి నేత్రదానం చేయడం ద్వారా చూపు కోల్పోయిన వారికి కార్నియల్ మార్పిడి ద్వారా దృష్టిని తిరిగి అందించే అవకాశం ఉంటుందని వివరించారు.నేత్రదానం అనేది మానవత్వానికి ప్రతీక అని, ప్రజలు నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగించుకొని ముందుకు రావాలని సూచించారు. ముఖ్యంగా యువత, ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామస్థులు నేత్రదానంపై అవగాహన పెంచుకొని ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రామారెడ్డి ఆసుపత్రి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొని నేత్రదాన ప్రతిజ్ఞ చేశారు. నేత్రదానం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన వారికి దృష్టిని అందించడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మన కళ్లతో మరొకరి జీవితంలో వెలుగు నింపుదాం నేత్రదానం చేద్దాం అని పిలుపునిచ్చారు.

# నిజాంసాగర్ ప్రధాన కాలువకు నేడు సాగునీటి విడుదల

-మొదటిపేజీ తరువాయి
హెచ్చరించారు.రైతులు పశువులు, గొర్రెలను కాలువలోకి దింపవద్దని, పిల్లలను కాలువ పరిసరాలకు ఒంటరిగా పంపవద్దని అధికారులు సూచించారు.కాలువ గట్లు, స్లూయిస్‌లు, వంతెనలు, నీటి ప్రవాహ ప్రాంతాల వద్ద అవసరం లేకుండా సంచరించరాదన్నారు.నీటి ప్రవాహాన్ని చూసేందుకు, ఫొటోలు, వీడియోలు తీసేందుకు కాలువకు దగ్గరగా వెళ్లడం ప్రమాదకరమని హెచ్చరించారు.నీరు ప్రవహిస్తున్న సమయంలో వ్యవసాయ పనుల కోసం కాలువలోకి ప్రవేశించరాదని తెలిపారు.ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి నీటిపారుదల శాఖ సూచనలు పాటించాలని అధికారులు కోరారు.

# విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ

**విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి : సర్పంచ్ రవి**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం నరసన్నపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ రవి ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. విద్యార్థులు యూనిఫాంలను ధరించి పాఠశాలకు క్రమశిక్షణతో హాజరై విద్యలో రాణించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్యా వాతావరణం కల్పించడంలో గ్రామపంచాయతీ తరపున సహకారం అందిస్తామని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తే వారు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. యూనిఫాంల పంపిణీతో విద్యార్థుల్లో ఆనందం నెలకొంది. పాఠశాల విద్యార్థులు కొత్త యూనిఫాంలను అందుకోవడంతో ఉత్సాహంగా కనిపించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి, ఉప సర్పంచ్ శేఖర్, వార్డు సభ్యులు స్వామి, ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కల్లాలకు భూమి కేటాయించాలి.. గ్రామస్తుల డిమాండ్



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 1** రైతుల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగ్లూర్ గ్రామస్తులు మంగళవారం మండల నిజాంసాగర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. 165 సర్వే నంబర్‌లో ఉన్న రెవెన్యూ భూమిని ఫారెస్ట్ అధికారులు కంచె వేసి స్వాధీనం చేసుకున్నారని గ్రామస్తులు ఆరోపించారు. దీంతో రైతులకు వడ్ల కల్లాలు ఏర్పాటు చేసుకునేందుకు భూమి లేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. గ్రామంలో ప్రభుత్వ భూమి అందుబాటులో లేదని, 165 సర్వే నంబర్‌లో ఉన్న భూమిని అధికారులు సమగ్రంగా సర్వే చేసి, గ్రామ రైతులకు వడ్ల కల్లాల కోసం స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై పలుమార్లు అధికారులను ఆశ్రయించినా పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో మండల సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. రైతుల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరించాలని కోరారు.

# అక్రమ పట్టాలపై విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశం

**పట్టా భూములుగా మార్చిన ఆఫీసర్లకు చర్యకు ఆదేశం**


GOVERNMENT OF TELANGANA

Lr.No: E1/452/2025-1

Dt: 25.08.2026

Sub:- Forest Lands- Kamareddy Dist. – Mallapur (V) Birkur (M) – Specific report called for – Reg.

Ref:- 1.CCLA,TG Hyd Memo.No.3599/ Land Admin.IV/A1/2025-1, Dt.18.02.2025.
2.Collr. Kmr Lr.No.E1/452/2025 Dt:12.3.2025 & 3.3.2025.
3.Tahsildar, Birkur, Lr.No. B/185/2025, Dt.29.03.2025.
4.RDO, Banswada, Lr.No. H2/2725/2026, Dt.21.08.2026.

Attention is invited to the ref. 2nd cited wherein it was requested enquire into the matter and send report along with record of enquiry viz. Forest Gazette, maps, Revenue Records, 22A list, and if the allegations of the petitioner are found correct & take action as per rules and furnish the name of the Revenue Officers involved in the alleged illegal issuance of patta in Forest lands and send report but the report received in the reference 3rd & 4th cited are not specific, precise conclusive, whereas the allegations of the petitioner is that illegal pattas were issued in the Forest land spread over Ac.150.00 gts in Sy.No.84/1 situated at Mallapur (V) Birkur (M) & the applicant has sought the action taken against the Revenue / Forest Officials involved in issuance of illegal pattas, it is not reported whether the allegation is established if so the officers responsible & action taken against them.

Therefore, the Revenue Divisional Officer, Banswada / Tahsildar, Birkur are once again requested to personally enquire into the complaint filed by the petitioner and report specifically as to whether any illegal pattas were issued forest lands if so the details, officers involved, action taken and send precise report along with record of enquiry.

Yours faithfully,
Sd/-
Addl. Collector : Kamareddy.

//Attested//
Superintendent,
Collectorate, Kamareddy.

**బీర్కూర్, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 01:** –కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం మల్లాపూర్ గ్రామ శివారులో గల అటవీ భూములను కొందరు కబ్జా చేశారని సాయాగౌడ్ అనే వ్యక్తి కలెక్టర్కు గత నెల 25వ తేదిన కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ విషయమై అటవీ భూములను అక్రమంగా పట్టా చేసినట్లు వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రెవెన్యూ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. బీర్కూర్ మండలం మల్లాపూర్ శివారులోని సర్వే నెం. 84/1 లో గల అటవీ భూములలో అక్రమ పట్టాలు జారీ చేసినట్లు అమృతం సాయాగౌడ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేయగా దీనిపై విచారణ చేపట్టి నిజమైతే ఆ సంబంధిత శాఖ ఆఫీసర్లపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సర్వే నెం. 84/1లో ఉన్న 150.00 ఎకరాల అటవీ భూమిలో చట్టవిరుద్ధ పట్టాలు జారీ చేయబడ్డాయని పిటిషనర్ ఆరోపించారు. ఈ చట్టవిరుద్ధ పట్టాల జారీలో ప్రమేయం ఉన్న రెవెన్యూ , అటవీ ఆఫీసర్లపై చర్య తీసుకోవాలని దరఖాస్తుదారు కోరారు. పిటిషనర్ దాఖలు చేసిన ఫిర్యాదుపై బాన్సువాడ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, బీర్కూర్ తహసీల్దార్ స్వయంగా విచారణ జరిపి, అటవీ భూములకు ఏవైనా అక్రమ పట్టాలు జారీ చేయబడ్డాయా?.. అనే దానిపై నిర్దిష్టంగా నివేదికను సమర్పించి, ఒకవేళ జారీ చేయబడితే, దాని వివరాలు, ప్రమేయం ఉన్న అధికారులు, తీసుకున్న చర్యలతో పాటు విచారణ రికార్డుతో కూడిన కచ్చితమైన నివేదికను పంపవలసిందిగా బాన్సువాడ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్కు, బీర్కూర్ తహసీల్దార్ కు సూచించారు.

# ఐదుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలం రుద్రారం గ్రామ శివారులో జూదం ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను ఎల్లారెడ్డి పోలీసులు మంగళవారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు రుద్రారం గ్రామంలో జూదం ఆడుతున్న ఐదుగురు పట్టుబడ్డారని ఎస్సై రాజు అన్నారు. వారి వద్ద నుండి రూ.9,800 నగదు, 3 మొబైల్ ఫోన్లు ఒక ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై యెల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అక్రమ జూదంపై ఉక్కుపాదం మోపుతామని, ఎవరైనా నిర్వహించినా, ఆడినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీ ఎన్నిక

**శబ్దిపూర్‌లో ఏకగ్రీవంగా బాధ్యతలు స్వీకరించిన నూతన కార్యవర్గం**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం శబ్దిపూర్ గ్రామంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామంలో విశ్వహిందూ పరిషత్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడంతో పాటు, సంస్థ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించే ఉద్దేశంతో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సభ్యులు నూతన కమిటీకి బాధ్యతలను అప్పగించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా తొండల భూమయ్య, ఉపాధ్యక్షులుగా గారిగే సంగ గౌడ్, సెక్రటరీగా అబ్బగోని రాజశేఖర్ గౌడ్, సాంస్కృతిక కార్యదర్శిగా కంచర్ల నరేష్, మహిళా అధ్యక్షురాలిగా దూసగమ శారదలను ఎన్నుకున్నారు. అలాగే సభ్యులుగా పోచయ్య, నరేష్, సంతోష్ కుమార్ తదితరులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలను గ్రామస్థాయిలో సమన్వయంతో నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో సంస్థ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు సభ్యులందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. నూతన కమిటీ ఎన్నికతో శబ్దిపూర్ గ్రామంలో విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాలకు మరింత ఊపునివ్వాలని సభ్యులు ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు, కార్యకర్తలు, నూతన కమిటీ సభ్యులు, గ్రామానికి చెందిన పలువురు పాల్గొన్నారు.

# పాఠశాలలకు ఏకరూప దుస్తుల పంపిణీ



**గాంధారి, సెప్టెంబరు 01(ప్రజాజ్యోతి )** గాంధారి మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలకు విద్యార్థుల ఏకరూప దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. మండల విద్యాధికారి శ్రీహరి సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఏకరూప దుస్తులను అందజేశారు. విద్యార్థులకు అవసరమైన దుస్తులను సకాలంలో అందించడం ద్వారా పాఠశాలల్లో సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఏపీఎం ప్రసన్నకుమార్, సీసీ గొర్రె రాములు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు వడ్ల శారద, సీఏలు లక్ష్మీదేవి, సవిత, స్వప్న, వనిత, కవిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# నూనెగింజల ఆయిల్ ఫామ్ సాగుపై శిక్షణ



**డొంగ్లీ సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి)** మండల వ్యవసాయ అధికారి రాజు, కేవీకే రుద్రూర్ శాస్త్రవేత్త ఇందుధర్ రెడ్డి ఆధ్వర్యంలో కామరెడ్డి జిల్లా మద్నూర్ లోనే మేనూర్ గ్రామంలో మంగళవారం రైతు వేదికలో నూనె గింజల ఆయిల్ ఫామ్ సాగుపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ పథకం ద్వారా సోయాబీన్ రకం డి ఎస్ బి –34, ఎం ఏ సి ఎస్ –1460 రకం వాటిపై సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు.అదేవిధంగా రైతులకు నానో డిఏపీ ని పంపిణీ చేశారు. అనంతరం సోయాబీన్, ఆయిల్ ఫామ్ సాగు పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మేనూర్ గ్రామ సర్పంచ్ అశోక్ పటేల్, ఉప సర్పంచ్ మల్కాజీ, ఎఫ్ పి ఓ చైర్మన్ చాట్ల గోపాల్, ఏఈవో విశాల్ గౌడ్, రాజహిత, రైతులు గోపాల్, భీమ్ రావు,నాగ్నాథ్, హన్మండ్లు తదితరులు పాల్గొన్నా

# సీపీఎస్ రద్దు చేయాలి ఓపీఎస్ పునరుద్ధరించాలి

**నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఉద్యోగులు**



**ఎల్లారెడ్డి,సెప్టెంబర్ -1(ప్రజా జ్యోతి )** సీపీఎస్ రద్దు చేయాలి – ఓపీఎస్ పునరుద్ధరించాలి టీజేఏసీ ప్రెసిడెంట్ మహిపాల్ శరణు, అన్నారు. మంగళవారం టీజీజేఏసీ పిలుపు మేరకు సీపీఎస్ విద్రోహ దినోత్సవ సందర్భంగా టీజేఏసీ ప్రెసిడెంట్ మహిపాల్ శరణు, సెక్రటరీ ఆధ్వర్యంలో యెల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టీజేఏసీ ప్రెసిడెంట్ మహిపాల్ శరణు మాట్లాడుతూ, సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగుల భవిష్యత్ ఆర్థిక భద్రత ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పదవీ విరమణ అనంతరం ఉద్యోగులకు గౌరవప్రదమైన, భద్రమైన పెన్షన్ అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం టీజీజేఏసీ ఆధ్వర్యంలో చేపట్టే ఉద్యమ కార్యక్రమాలకు ఉద్యోగులంతా ఐక్యంగా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ నాయకులు, వివిధ శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొని సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సంఘీభావం తెలిపారు.

# జర్మన్ బృందం ప్రతినిధి సమావేశంలో పాల్గొన్నా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

తరువాయి
తెలంగాణ అందిస్తున్న అనుకూల వాతావరణాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రతినిధి బృందానికి వివరించారు.అంతేకాకుండా, ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చ జరిగింది. తెలంగాణ ఎగుమతిదారులు జర్మనీతో పాటు విస్తృత యూరోపియన్ మార్కెట్‌ను సులభంగా చేరుకునేలా ప్రత్యేకంగా తెలంగాణ–జర్మనీ లాజిస్టిక్స్ కారిడార్ ఏర్పాటు అవకాశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ, తెలంగాణకు మరింత జర్మన్ సాంకేతికత, భారీ పెట్టుబడులు, అత్యాధునిక తయారీ రంగాన్ని తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జర్మన్ పరిశ్రమతో బలమైన, దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని నిర్మించే దిశగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

# రైతు వేదికలో రైతు నేస్తం

**-- ఎపిసోడ్-105 ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం**



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి)** ?రామారెడ్డి రైతు వేదికలో రైతు నేస్తం (ఎపిసోడ్-105) ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎల్ నినో ప్రభావం, వాతావరణ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, ఎరువుల సరఫరా ఫ్రేమ్‌వర్క్ యాప్ వివరణ మరియు వర్షాభావ పరిస్థితుల్లో నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.అదేవిధంగా ఎల్లారెడ్డి ఏడిఏ మాట్లాడుతూ రైతులు డిజిటల్ పంట నమోదులో పాల్గొని సర్వేయర్స్ వచ్చినప్పుడు కచ్చితమైన డేటా ఇవ్వాలని సూచించడం జరిగింది.?కార్యక్రమంలో
ఎల్లారెడ్డి ఏడీఏ సుధా మాధురి ?ఎంఏఓ భాను శ్రీ, రామారెడ్డి సర్పంచ్ ప్రవీణ్,?ఆత్మ డైరెక్టర్ రవి, ఏఈఓ రాకేష్ మినుకుల మరియు ?రైతులు పెంటయ్య, ప్రతాప్ రెడ్డి, నరేష్, రాజయ్య, స్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాలలో గిరిజన విద్యార్థుల సమస్యలపై అధికారుల తనిఖీ

**భోజనంలో నాణ్యత లేదని విద్యార్థుల ఫిర్యాదు..**
**అన్నంలో పురుగులు కనిపిస్తున్నాయని ఆవేదన**
**నాణ్యమైన ఆహారం అందించకపోతే చర్యలు తప్పవని అధికారుల హెచ్చరిక**

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)**కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలోని శ్రీచైతన్య కార్పొరేట్ హైస్కూల్‌లో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థుల సమస్యలపై జిల్లా అధికారులు మంగళవారం ప్రత్యేకంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో ఎస్టీ బాలబాలికలకు అందుతున్న విద్య, భోజనం, వసతులు, ఇతర సౌకర్యాలపై అధికారులు ఆరా తీశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల్లో లోపాలున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి (డీటీడీఓ) సౌజన్య పాఠశాలను సందర్శించి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు చౌహాన్ వినోద్ నాయక్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనంలో నాణ్యత లోపించిందని, ఆహారం విషయంలో నిర్లక్ష్యం జరుగుతోందని ఆయన అధికారులకు వివరించారు. దీంతో స్పందించిన డీటీడీఓ సౌజన్య పాఠశాలను సందర్శించి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

**విద్యార్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న అధికారులు**

ఈ సందర్భంగా అధికారులు బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద చదువుతున్న గిరిజన విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పాఠశాలలో తమకు అందుతున్న భోజనం, వసతులు, చదువు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమకు అందిస్తున్న భోజనంలో నాణ్యత లోపించిందని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అన్నంలో పురుగులు కనిపిస్తున్న సందర్భాలు ఉన్నాయని, భోజనం విషయంలో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మూడు పూటలా దాదాపు పప్పుచారు, సాంబార్‌నే అందిస్తున్నారని, భోజనంలో వైవిధ్యం



లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు అధికారులకు తెలిపారు. విద్యార్థుల నుంచి సమస్యలను నేరుగా విన్న అధికారులు పాఠశాలలో భోజన ఏర్పాట్లు, నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు.

**భోజన నాణ్యతపై అధికారుల ఆగ్రహం**

విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లోపించిందన్న విషయం తెలుసుకున్న డీటీడీఓ సౌజన్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడే విధంగా భోజనంలో నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన ఆహారం అందించడం పాఠశాల యాజమాన్యం బాధ్యత అని తెలిపారు. అనంతరం పాఠశాల మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్‌తో అధికారులు మాట్లాడి విద్యార్థులకు అందుతున్న భోజనం విషయంలో తగిన చర్యలు తీసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఫిర్యాదులు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంటగది పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, భోజనం తయారీ, విద్యార్థులకు వడ్డించే విధానం వంటి అంశాలపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

**విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ**

బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకం కింద చదువుతున్న గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అంశాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థుల చదువుతో పాటు వారి ఆరోగ్యం, భద్రత, భోజనం, వసతి వంటి అంశాలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు.

**ఫిర్యాదులపై స్పందించిన అధికారులు**

గిరిజన విద్యార్థులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంతో అధికారులు వెంటనే స్పందించి పాఠశాలను సందర్శించడం పట్ల గిరిజన విద్యార్థి సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సంబంధించిన సమస్యలపై అధికారులు ఇదే విధంగా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంలో యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారు కోరారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు చౌహాన్ వినోద్ నాయక్, మాలోత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

## తండా పాఠశాలలో ఆధార్ బయోమెట్రిక్



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం గోకుల్ తండాలో గ్రామపంచాయతీ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఆధార్ బయోమెట్రిక్ అప్డేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి. శ్రీనివాస్,ఉప సర్పంచ్ మంజుల, సంతోష్, వార్డు సభ్యులు రమేష్, శంకర్ మరియు ఆధార్ ఆపరేటర్ బాలరాజు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కార్ లో రైతుల కష్టాలు



**సదాశినగర్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)** 22 ఎ కింద పట్టా భూములు కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలో 3 100 ఎకరాల భూమిని 22ఋ కింద పెట్టడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ఆరోపించారు. సదాశివ నగర్ మండల తహశీల్ ఆఫీస్ కి వెళ్లగా కొందరు పట్టా రైతులు మాజీ జెడ్పిటిసి ని కలిసి తమ ఇబ్బందులను వివరించారు. దీంతో అక్కడే ఉన్న రెవెన్యూ సిబ్బంది ప్రశ్నించగా కొన్ని పట్టా భూములు 22 కింద నిషేధిత జాబితాలో వెళ్లిన విషయం వాస్తవమే నాని వాటిని పరిశీలించి తొలగించడానికి చూస్తున్నామన్నారు ఇప్పటికే ఒక గ్రామంలో చెల్లి పెళ్లి చేయడానికి భూమిని విక్రయించగా నిషేధిత జాబితాలో ఉందని పట్టా చేయకపోవడంతో పెళ్లి నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందని రైతు నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు అధికారులు అలసత్వం వహించకుండా రికార్డులను పరిశీలించాలని రెవెన్యూ అధికారులకు మాజీ జెడ్పిటిసి సూచించారు నిషేధిత జాబితాలో నుంచి తొలగించడానికి ఏడి సర్వేయర్ నుంచి చేతివారు కానీ లాజరు గాని తీసుకురావాలని గత రెండు నెలలుగా రెవెన్యూ అధికారులు అటు సర్వే అధికారులు దింపుతున్నారని నరేష్ ఆవేదన వ్యక్తం చేశారు అధికారులను నిర్లక్ష్యం వల్ల పట్టా భూములు 22ఋ కింద పడ్డాయని వెంటనే వీటిని సరి చేయవలసిన అధికారులే రైతులను సర్వే కార్యాలయాలకు తిప్పడం సర్వే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ నెలల తరబడి తెంపుకొని రికార్డులు లేవని సమాధానం ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు ప్రజా పాలన అంటూ ప్రగాల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం ఏమిటి అని ప్రశ్నించారు కొన్ని భూములు ఇళ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత కూడా నిషేధిత జాబితాలో చేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహమే అని పేర్కొన్నారు ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం సమగ్ర విచారణ జరిపి పట్టాదారులకు న్యాయం చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని మాజీ జెడ్పిటిసి హెచ్చరించారు.

## నూతన సిఐ కి సన్మానం



**సదాశినగర్ సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశినగర్ సిఐ వీరయ్య కు భూంపల్లి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సోమవారం గ్రామంలోని అంబరీశ్వర స్వామి ఆలయానికి విచ్చేసిన సిఐ కి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు మాజీ ఎంపీపీ రమేష్ మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ గంగాధర్ విట్టల్ రావు గడీల కిషన్ రావు గొల్ల కోటేశ్వర్ గాండ్ల రాములు రవి తదితరులు సిఐ కి ఘనంగా శాలువాతో సన్మానించారు. మొట్టమొదటిసారిగా సిఐ గా బాధ్యతలు చేపట్టి భూంపల్లి శివాలయానికి రావడం తమకు ఆనందంగా ఉందని వారు సీఐకి వివరించారు శాంతి భద్రతలకు తనకు సహకరించాలని కోరారు.

## కాలభైరవ స్వామి ఆలయంలో సింధూర పూజలు



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 01(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి-రామారెడ్డి గ్రామాలలో కొలువై ఉన్న పవిత్రమైన పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా స్వామివారికి ఘనంగా సింధూర పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారికి తీర్థ ప్రసాదాలు, నైవేద్యాలు, అదేవిధంగా పూజలను ఘనంగా నిర్వహించారు. తదుపరి ఆలయ సిబ్బంది అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో ప్రభు రాంచంద్రం గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, వంశీకృష్ణ, ఆలయ సేవకులు నాగరాజు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల బరువు, ఎత్తు నమోదు



**కామారెడ్డి టౌన్ , సెప్టెంబర్ 1 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం చిన్నారుల బరువు, ఎత్తు కొలిచే కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రానికి హాజరవుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు భాగంగా చిన్నారుల బరువు, ఎత్తును జాగ్రత్తగా నమోదు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పిల్లలను ప్రతిరోజూ ఉదయం 9 గంటలకే అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. చిన్నారులకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అంగన్వాడీ కేంద్రాల ద్వారా విద్యతో పాటు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సేవలను అందిస్తున్నట్లు తెలిపారు.

చిన్నారుల బరువు, ఎత్తును క్రమం తప్పకుండా నమోదు చేయడం ద్వారా వారి ఎదుగుదలను పర్యవేక్షించవచ్చని, పిల్లల్లో పోషకాహార లోపాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రం సిబ్బందికి సహకరిస్తూ పిల్లలను క్రమం తప్పకుండా కేంద్రానికి పంపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, ఆశా వర్కర్లు సిద్ధం, సావిత్రి, అంగన్వాడీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై ప్రత్యేక అధికారి పరిశీలన





**గాంధారి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని కారక్వాడీ గ్రామాన్ని మంగళవారం మండల ప్రత్యేక అధికారి, డీఆర్‌డీఓ దామోదర్‌రెడ్డి సందర్శించారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వీబీగ్రామ్ పథకం కింద నిర్మిస్తున్న సోక్‌పిట్‌లు, ఎస్‌బీఎం పథకం కింద చేపడుతున్న డ్రెయిన్ ఎండ్ సోక్‌పిట్ పనులను పరిశీలించి వాటి పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వారి విద్యాభ్యాసం, హాజరు, పాఠశాలలోని మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.గ్రామంలో మురుగు, చెత్తాచెదారం నిల్వ ఉండకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, సర్పంచ్, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన --సర్పంచ్ దోకి లచ్చయ్య

**కామారెడ్డి సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్, లచ్చయ్య, ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించడం జరిగింది.

## నేటి ఐక్య సభను విజయవంతం చేయాలి



**గాంధారి, సెప్టెంబర్ 01 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని హారాలే గార్డెన్స్‌లో నేడు నిర్వహించనున్న జిల్లా విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం సభను విజయవంతం చేయాలని మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కమ్మరి సురేష్‌చారి, ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అవుసుల రాజుచారి పిలుపునిచ్చారు.మంగళవారం గాంధారి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని నేడు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి కామారెడ్డి జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి విశ్వబ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.సంఘం ఐక్యత, అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న ఈ సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీజేఏ, ఎన్‌యూజే(ఐ) వినతిపత్రం

**కామారెడ్డి,సెప్టెంబర్ 01 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు ఎదుర్కొం టున్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించాల ని, వారి సంక్షేమానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,తెలంగాణ జర్నలి స్ట్ అసోసియేషన్ (టీజేఏ) మరియు ఎన్‌యూజే (ఐ) కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరే ట్‌లో వినతిపత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్ సెలవులో ఉండటంతో, ఈ వినతిపత్రాన్ని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్ఓ) పాండు నాయక్‌కు అధికారికంగా అందజేశారు.ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య నిరంతరం వారధిలా పనిచేస్తూ, సమాజాన్ని చైతన్యపరుస్తున్న జర్నలిస్టుల సంక్షేమం ప్రభుత్వ బాధ్యత అని సంఘం నాయకులు ఈ సందర్భంగా గుర్తుచేశారు.జిల్లాలోని వివిధ ముద్రణ, ఎలక్ట్రాని క్, డిజిటల్ మీడియా రంగాలలో అంకిత భావంతో పనిచేస్తున్న పాత్రికేయులు క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు స్పందించి జర్నలిస్టుల హక్కు ల పరిరక్షణకు, కుటుంబాల భద్రతకు ప్రత్యేక విధా నాన్ని అమలు చేయాలని కోరారు.

**ప్రధాన డిమాండ్లు మరియు సమస్యలు...!**

అక్రిడిటేషన్ కార్డుల మంజూరు అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఎలాంటి జాప్యం లేకుండా మీడియా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలి. ప్రతి రెండు నెలలకు ఒకసారి అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి, దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి కార్డులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలి. ఇళ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు: నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన జర్నలిస్టులకు తగిన ప్రాధాన్యత కల్పించాలి. జర్నలిస్టుల పిల్లల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర పథకాల ద్వారా తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచార సమన్వయం జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో నిర్వహించే ప్రెస్‌మీట్లు, ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల సమాచారాన్ని జర్నలిస్టులకు ఎప్పటిక ప్పుడు సకాలంలో అందించాలి.విధి నిర్వహ ణలో ఇబ్బందులు సృష్టించే వారిపై, సమస్య లు ఎదురైనప్పుడు అధికారుల నుంచి తగిన రక్షణ, సహకారం అందేలా ఆదేశాలు జారీ చేయాలి. ప్రత్యేక సమీక్షా సమావేశాలు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, వాటి పరిష్కారానికి అధికార యంత్రాంగం చొరవ చూపాలి. ఈ కార్యక్రమంలో ఎన్‌యూజే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు వి. రాజేందరనాథ్, టీజేఏ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోవర్ధన్, టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ సీఐ.హెచ్, ఉపాధ్యక్షులు అమృత్ రావు, వర్కింగ్ సెక్రెటరీలు మోహన్, శ్రీనివాస్ రావు, కార్యదర్శి నవీన్, కోశాధికారి సుందర్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్క సిద్ది రాములు పాల్గొన్నా రు. టీజేఏ సభ్యులు తదితర ప్రముఖ పాత్రికేయులు భారీ సంఖ్యలో హాజరై తమ నిరసనను, సంఘీభావాన్ని తెలియ జేశారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం సాను కూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.






## రష్మిక నుంచి బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు.. మైసా రిలీజ్ డేట్ ప్రకటించిన మేకర్స్

నేషనల్ క్రష్ రష్మిక మందన్న ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉంది. ఇప్పటికే విభిన్నమైన కథలు, పాత్రలను ఎంచుకుంటూ పాన్ ఇండియా స్థాయిలో తన మార్కెట్‌ను మరింత పెంచుకుంటున్న ఈ భామ.. ఇప్పుడు మరో ఆసక్తికరమైన సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న పాన్ ఇండియా మూవీ 'మైసా' విడుదల తేదీ ఖరారైంది. 'మైసా' చిత్రాన్ని 2026 నవంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా రష్మిక చేతిలో ఈటె పట్టుకుని, అత్యంత పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించే ఇంటెన్స్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఇప్పటివరకు గ్లామర్, లవ్, ఫ్యామిలీ, కామెడీ వంటి విభిన్న పాత్రల్లో కనిపించిన రష్మిక.. 'మైసా'లో మాత్రం పూర్తిగా భిన్నమైన అవతార్‌లో కనిపించనుంది. ఇందులో ఆమె గోండ్ గిరిజన మహిళ, తిరుగుబాటుదారిణి పాత్రలో నటిస్తున్నట్లు సమాచారం. పాత్ర కోసం రష్మిక తన లుక్, బాడీ లాంగ్వేజ్‌లోనూ భారీ మార్పులు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. 'మైసా' కథ గిరిజన ప్రాంతాల నేపథ్యంలో సాగుతుందని తెలుస్తోంది. అక్కడి ప్రజల జీవన విధానం, వారి నమ్మకాలు, సమస్యలు, పోరాటం వంటి అంశాలను కథలో చూపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా రష్మిక పాత్ర చుట్టూనే కథనం ఎక్కువగా నడుస్తుందని టాక్. ఈ సినిమాలో రష్మిక ఇప్పటివరకు చేయని యాక్షన్ షేడ్స్‌తో కూడిన పాత్రలో కనిపించనుంది. చేతిలో ఈటె పట్టుకుని కనిపిస్తున్న పోస్టర్ చూస్తే.. సినిమాలో ఆమె పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందో అర్థమవుతోంది. ఈ సినిమా కోసం రష్మిక అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'మైసా'తో రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ కొనసాగుతోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని అనిల్, అజయ్ సయ్యపురెడ్డి, శ్రీకాంత్ సాతి కలిసి అన్‌ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నారు. తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. కథకు తగ్గట్టుగా భారీ యాక్షన్ సన్నివేశాలు, గిరిజన నేపథ్యాన్ని ప్రతిబింబించే విజువల్స్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే రష్మికకు 2026 చివరి రెండు నెలలు మరింత ప్రత్యేకంగా మారనున్నాయి. ఇప్పటికే విజయ్ దేవరకొండతో కలిసి నటిస్తున్న 'రణబలి' చిత్రం అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ తర్వాత కేవలం 42 రోజుల వ్యవధిలోనే 'మైసా' నవంబర్ 27న విడుదల కానుంది.

## 'కల్కి2'పై బిగ్ అప్‌డేట్..!





దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కిన పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఐయామ్ ది గేమ్'. ఈ చిత్రం సెప్టెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు రానుంది. వేఫెరర్ ఫిలిమ్స్ సమర్పణలో నహాస్ హిదాయత్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన నాగ్ అశ్విన్ మాట్లాడుతూ 'కల్కి2'కి సంబంధించిన అప్‌డేట్‌ను పంచుకున్నారు. ఇప్పుడీ వీడియో వైరల్ అవుతోంది.

'ఇప్పటివరకు పది రోజుల షూటింగ్ చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. ప్రభాస్‌కు సమయం దొరకపోవడంతో లేట్ అవుతుంది. అతనికి సమయం దొరికాక పెద్ద షెడ్యూల్ ప్లాన్ చేస్తాం' అని వెల్లడించారు.

**2024లో విడుదలై..**

కాగా ప్రభాస్ - నాగ్ అశ్విన్ కాంబోలో వచ్చిన బ్లాక్‌బస్టర్ హిట్ 'కల్కి 2898 ఏడీ'. 2024 జూన్ 27న విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.1100 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశాపటానీ, దీపికా పదుకొణె కీలక పాత్రల్లో నటించారు. ఇప్పుడు 'కల్కి2' కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఈ తరహాలో 'కల్కి2'కి సంబంధించిన అప్‌డేట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది.

## దుల్కర్ సల్మాన్ 'ఐయామ్ గేమ్'కు లెంగ్తీ రన్ టైం..!

దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న యాక్షన్ థ్రిల్లర్ ఐయామ్ గేమ్. నిహాస్ హిధయత్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 20న విడుదల కావాల్సింది. కానీ పలు కారణాల వల్ల సెప్టెంబర్ 3 ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఒకేసారి పలు ప్రధాన భాషల్లో విడుదల కానుంది. ఐయామ్ గేమ్ సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు క్లీన్ యూ/ఏ 16ం సర్టిఫికెట్ జారీ చేసింది. ఈ చిత్రానికి రన్ టైం 173 నిమిషాలు (2 గంటల 57 నిమిషాలు). రన్ టైం ఎక్కువ కావడం కారణంగా ఆడియెన్స్‌ను ఎంగేజ్ చేయాలంటే స్టోరీ, స్క్రీన్ ప్లే చాలా కీలకం. మరి డైరెక్టర్ లెంగ్తీ రన్ టైం సినిమా చూసేలా ప్రేక్షకులను ఎలా కుర్చీలకు కట్టిపడేస్తాడో చూడాలి. ఈ చిత్రంలో కయాదు లోహర్, ఆంటోనీ వర్గీస్, మిస్కిన్, కథిర్, సంయుక్తా విశ్వనాథన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.





## 'ఇరుముడి'తో రవితేజ.. 'మారెమ్మ'తో తమ్ముడి కొడుకు

'ఇరుముడి' హిట్ కొట్టిన రవితేజ మంచి జోష్‌లో ఉన్నాడు. ఇప్పుడు ఇతడి ఇంటి నుంచి మరో హీరో రాబోతున్నాడు. రవితేజ తమ్ముడు రఘు కొడుకు మాధవ్ ప్రధాన పాత్ర చేసిన 'మారెమ్మ' విడుదలకు సిద్ధమైంది. వచ్చే శుక్రవారం(సెప్టెంబరు 10) ఈ మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ వదిలారు. ఇది ఆకట్టుకునేలా ఉంది. గతంలో 'లవ్ యూ ఇడియట్' అనే మూవీలో మాధవ్ హీరోగా పరిచయమయ్యాడు. కానీ ఇదొచ్చిందా లేదా అనే సంగతి జనాలకు పెద్దగా తెలీదు. తర్వాత విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే 'మారెమ్మ' ఒప్పుకొన్నాడు. ఏడాది క్రితం దీని గురించి ప్రకటన వచ్చింది. కొన్నిరోజుల క్రితం మూవీ రిలీజ్ డేట్ ప్రకటించారు. ఇప్పుడు ట్రైలర్ విడుదల చేశారు. మారెమ్మ అనే గ్రామ దేవత, ఈ దేవి కోసం పెంచే ఓ దున్నపోతు. దాన్ని కాపాలా కాసే ఓ కాపరి. ఊరిలో జరిగే కొన్ని అరిష్టాలు. ఇలా ట్రైలర్ సాగింది. తెలంగాణలోని ఓ పల్లె నేపథ్యంగా మూవీ ఉండనుంది. ఇందులో మాధవ్ సరసన దీపా బాలు హీరోయిన్‌గా చేసింది. మంచాల నాగరాజు దర్శకుడు. ఈ సినిమాతోనైనా మాధవ్ హీరోగా సక్సెస్ అందుకుంటాడేమో చూడాలి?

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967